దెబ్బతిన్న అహం

వేదుల మీనాక్షీదేవి

"అమ్మా, ఎవరండి వంటకు మనిషి కావాలన్నారుట?"

"ఎవరు చెప్పారు మీకు?"

"మంగళాంబగారండి."

"ఔను. నేనే చెప్పాను ఆవిడతో. పండగ నాలుగురోజులుంది. పండగకి ముందు రోజున అమ్మవారి నైవేద్యాలుంటాయి. ఆ రెండురోజులూ వంట చేసిపెట్టాలి."

"ఎంతమందికి వంట? పాతికా? యాభయ్యా?"

'శ్రీదేవి తెల్లబోయింది.'

"అదేమిటండీ? సంతర్పణ అనుకున్నారా? సమారాధన అనుకున్నారా? మా యింట్లో వాళ్లమే. అంతా మొత్తం అడ్డెడు బియ్యంకంటె అవసరంలేదు. నా వొంట్లో బాగా లేకగాని నేనే వండుదును" అంది.

"అదికాదుతల్లీ. ఉజ్జాయింపుకోసం అడిగానంతే. మీరు యెంతమందికి వండమంటే అంతమందికే వండుతాను. మేము యెక్కడికైనా వెడితే వందల లెక్కని వండడం అలవాటులెండి. ఏ పిండివంటకావలసినా ఒక్కగంట ముందు చెబితే తయారుచేస్తాను" అన్నాడు వచ్చిన అతను.

"ఆ రెండురోజులు వండినందుకు ఏమి కావాలో చెప్పండి" అడిగింది శ్రీదేవి.

"మీకు తెలియనిదేముందమ్మా. ఏదో మీదయ. పిల్లలుగలవాణ్ణి" అన్నాడు.

"అదంతా వఠే లెండి. ఇంత అని మీ నోటితో మీరు చెప్పందే నాకేమి తెలుసు" అంది శ్రీదేవి.

"ఎనిమిదిరూపాయ లివ్వించండి" అన్నాడు.

"రెండురోజులకే యెనిమిది రూపాయలు కావాలా? మరోమాట చెప్పాలిగాని లేకపోతే యెవరైనా నవ్విపోతారు. న్యాయంగానే చెప్పామనుకుంటున్నారా?" అంది చిత్రపడుతూ.

"అందుకే కదండీ మిమ్మల్ని చెప్పమన్నాను. మీరు తల్లివంటివారు. మీ

ఏకాంతకాంత —చిత్రకారుడు: వడ్డాదిపాపయ్య.

బృంద నాట్యం

ఫొటో: జి. రామమూర్తి—మద్రాసు.

పాదాలదగ్గిర బ్రతకవలసినవాళ్లం. అలా గింజే యేలాగమ్మా?" అన్నాడాయన.

"వేసుక తేరం కాదు. ఇంతకన్న కిట్టదు" అని మరో మాట చెప్పండి" అంది శ్రీదేవి.

"ఆరురూపాయలకు తక్కువైతే కిట్టదండి. ఎందుకిన్ని మాటలు. తీరా వచ్చాక బేరం కుదరలేదని వెళ్లిపోయేవాడిని కాదు. ఒక్క గంటకష్టపడి యెవరికైనా ఏమితాయో యే జిలేబీయో మరే పిండివంటైనా సరే చేస్తే అయిదు రూపాయలిస్తారు. మీ యింట్లో ఒప్పుకున్నాక యింతకొక యింకో యింత యిస్తామన్నా మరో చోటికి పనికి వెడతానా? రోజంతా మీ యింట్లో పనికోసమే వుండిపోతాను. పండగరోజులలో రోజుకి మూడు రూపాయలకి తక్కువ యెవరూ ఒప్పుకోరు. తమరివన్నీ ఆలోచించండి. ఏదో పిల్లలు గలవాణ్ణి" అన్నాడు.

అతనన్న మాటలలో అసహజంకాని, అబద్ధంకాని ఏమీ కనబడలేదు. శ్రీదేవికి పదేపదే "పిల్లలు కలవాణ్ణి" అనడంతో జాలి వేసింది. ఇంట్లో ౮ సేపిల్లలున్నప్పుడు తగిన ఆర్థికస్తోమతు లేకపోవడం అంతబాధ అదే గాని మరొకటి లేదు! బిడ్డలు లేక ధనవంతులు తపస్సులు ధారపోస్తున్నారు. పుట్టకు ధనెత్తుతున్నారు! లక్షలు, కోట్లువచ్చే సంస్థానాలు ఒక్క వంశాంకురం లేక అన్యాక్రాంతం అయిపోతున్నాయి! గర్భదరిద్రుడికి బోలెడు సంతానం. దేవుని మహిమ విచిత్రం!—అనుకుంది శ్రీదేవి.

"అమ్మా సెలవా?" నమస్కరిస్తూ అన్నాడాయన.

"సరే మీరన్నట్టే యిస్తాను. మీ పేరు?" అంది శ్రీదేవి.

"శివయ్య అంటారు. వెళ్లొస్తానమ్మా" అంటూ శివయ్య వెళ్లిపోయాడు.

భార్యాబిడ్డలు పాపం నాలుగురోజులు సుభిక్షంగా తింటారు ఆ ఆరు రూపాయలతోను. రెండురోజులపాటు వండిపెడితే తనప్రాణం సుఖపడుతుంది. "ఏకక్రియా ద్వ్యర్థకరి" అనుకుంది శ్రీదేవి.

శ్రీదేవికి ఆరుగురు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. మగపిల్లలంతా స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లేవాళ్లు. ఆడపిల్లలు ఆఖరివాళ్లవడంవల్ల ఆ తల్లికి పిల్లలసాయం కించిత్తు కూడా లేదు. ప్రొద్దున్న లేచింది మొదలు రాత్రి పడుకోబోయేవరకు వంచిన నడుము యెత్తకుండా సరిపోతుంది. ఏ కాలం తొమ్మిదోగంటకి పిల్లలను బడులకి, భర్తను ఆఫీసుకి పంపాలి భోజనాలు పెట్టి. ఉదయం ఆరుగంటలకి కాఫీ యిస్తుంది. ఇటు అందరికీ నీళ్లు ఇయ్యాలి స్నానాలకి. పనిమనిషి తోడితే వాళ్లకి అసహ్యం. అటు వంట చేసుకోవాలి. లేచిననాడూ లేవనినాడూ అదే కార్యక్రమం. అటు సూర్యుడిటు పొడిచినా శ్రీదేవి పనులు యథాప్రకారంగా జరిగితీరవలసిందే! కానీ ఆదివారం సెలవు అందరికీ! ఆనాడు కొంచెం ఆలస్యంగా లేవవచ్చు. మునిగిపోయిందేముంది? కాఫీ, భోజనం మామూలుకంటె ఒక్కగంట ఆలస్యం అవుతుందంతేకదా అనుకుంటుంది శనివారం రాత్రి.

భర్తకి ఆదివారంతప్పితే మరి సెలవుండదు. ఏపనులున్నా, ఏవూరువెళ్లవలసివచ్చినా

ఆఫీసే వెళ్లాలి. ఉదయాన్నే వెళ్లి సాయంత్రానికి వస్తాడు. అవొక్క పూటకీ. స్నానం చెయ్యడానికి ఒకపంచ, తువ్వాలు పట్టుకుని వెళ్లాలి. తడిసినపంచ, తువ్వాలు ఆరే వ్యవధివుండాలి. కాని ఆవ్యవధి ఏది? ఆ ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే స్నానం చేసి వెడతాడు. ఇంకేం! శ్రీదేవి సెలవు దినపు ప్లాను కాన్సిల్! ఆదివారంనాడు మామూలుకంటె ఒక అరగంట ముందుగానే లేచి భర్తకి వేడినీళ్లు స్నానానికి యిచ్చి, కాఫీయిచ్చి వూరికి పంపుతుంది. అదిమొదలు దినచర్య ప్రారంభం. అలాగని ప్రతీవారం వెళ్లడు. ఒక్కొక్కప్పుడు వెడుతూంటాడు.

ఆదివారం అందరికీ శెలవయితే శ్రీదేవికి పనిరద్దీరోజు. అందరూ యింట్లో వుండే రోజు. ఆనాడు వాళ్ళకి తలంటినీళ్లు పొయ్యకపోతే మళ్లీ వారందాకా తీరిక దొరకదు. అందుచేత అందరికి అవ్వాళ తలంటినీళ్లు పోసితీరాలి. మధ్యాహ్నం అంతా యింట్లోవుండడం ఆనాడే. మిగిలిన రోజులలో ఫలహారం చేస్తే అంతా సాయంత్రం దాకా యిల్లుచేరుకోరు. అప్పుడు ఫలాహారం చేస్తే రాత్రికి భోజనాలకి స్వస్తి. ఆకలివెయ్యదు. అందుచేత ఆదివారం తప్ప ఫలహారం చెయ్యడానికి అనువైనరోజు లేదు. ఆ విధంగా అందరికి శెలవు దినమైన ఆదివారం శ్రీదేవికి గడ్డురోజుగా తయారవుతుంది. ఎవరో ఒకరు వచ్చిపోయేకొంప.

ఇదీ ఆమె నిత్యజీవితం. వెనకటి ఓపిక, పనిలో వుత్సాహం తగ్గింది క్రమంగా. ఆ ఉగాదికి వంటమనిషి వస్తాడు. తను వంట చేసుకోనక్కర్లేదు. అందరికీ సావకాశంగా నీళ్లు పోసుకుని అవతలపనులు చూసుకోవచ్చు. ఈమారు ఉగాదిపండగ తనకి పండగే నిజంగా. ఇదివరకు దాకా పండగలు వచ్చాయంటే తను వంటింట్లో మాడుకుపోవడమే కదూ? అనుకుంది శ్రీదేవి.

జీతం కుదిరాక అడ్వాన్సుగా ఒక రూపాయి పట్టుకుని వెళ్ళాడు శివయ్య.

ఉగాదినాడు ఏమిజరిగితే ఆ సంవత్సరమంతా అలాగే జరుగుతుందని అందరికీ ఒక నమ్మకం. అందుకే పనివాళ్లు, అమ్మకాలవాళ్లు అంతా ఆనాడు తలంటినీళ్లు పోసుకుని వారి వారి వ్యాపారాలలోకి వెళ్లిపోతారు. ఆ సంవత్సరం అంతా తమకు పనివుంటుందట. అలాగే తనకు వంటకి మనిషి కుదరడంవల్ల పండగరోజున శ్రమలేకపోవడమే కాక ఆ ఏడాదంతా భగవంతుడు సుఖాన్నే ప్రసాదిస్తాడు. ఈ ఆలోచనలతో పొంగిపోయింది శ్రీదేవి. భర్తతో చెప్పింది.

"పెడితే పెట్టావుకాని ఎరగనివాడికి రూపాయిచ్చావుకదా. వాడు మళ్లీ నీకు కనబడతాడా" అన్నాడు రాఘవరావు.

"ఇంకా నయం. మంగళాంబగారు పంపారు" అంది శ్రీదేవి.

"మంగళాంబగారు వచ్చినీతో చెప్పారా అతనిగురించి?"

"లేదు. ఆవిడ పంపారని చెప్పాడంతే"

"అయితే అతని మాట నమ్మి ఇచ్చావన్నమాట!"

సంవత్సరంపొడుగూ
ఆమె కుటుంబానికి
'ఓవల్‌టిన్ యిస్తుంది'

"ఓవల్‌టిన్"లో ఆరోగ్యం, బలము నిలబెట్టే అమూల్యమైన గుణాలుండడంవల్ల తెలివిగల గృహిణి తన కుటుంబానికి సంవత్సరం పొడుగునా "ఓవల్‌టిన్" ఇస్తుంది.

"ఓవల్‌టిన్" ఎల్లప్పుడూ వేసవివిరిగిందే చలిగా ఉన్నప్పుడు ఒక కప్ వేడి "ఓవల్‌టిన్"కంటె ఉత్తమమైనది ఇంకోటిలేదు. ఎండాకాలంలో అది ఉత్తమమైన శీతలపానీయంగా ఉపకరిస్తుంది. అది మెదడుకు, శరీరానికి పుష్టినిచ్చి హాయిగా నిద్రపట్టించును. "ఓవల్‌టిన్" ప్రకృతి సిద్ధమైన ఉత్తమ ఆహారములతో తయారుచేయబడింది. ఇంకను దీనిలో అదనంగా బి. డి విటమినులు చేర్చబడ్డాయి మీ స్టోరునుంచి ఆర్డరు చేయండి. అయితే అసలురకం "ఓవల్‌టిన్" మాత్రమే వాడండి.

డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్సు ట్రేడింగు కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

ఓవల్‌టిన్

చల్లగాగాని వేడిగాగాని త్రాగవచ్చును

'ఓవల్‌టిన్' అమెచూర్ కార్యక్రమం సిలోన్ రేడియోలో శనివారాలు రా 8 మండి 8-30 గం॥ల వరకు వినండి. (హిందీ-41.72 మీటర్లు)

OV. 443.

"ఒక్క రూపాయికదా! అబద్ధమాడితే ఎక్కడైనా మళ్లీ పనిదొరుకుతుందా అతనికి?" అంది శ్రీదేవి.

"ఎన్ని సంగతులు వినడంలేదు మనం. మన పక్కింటిప్లీడరుగారింటికి ఒకడు వచ్చి ప్లీడరుగారు కోర్టులో వున్నారు. గోడగడియారం యిమ్మన్నారన్నాడు. వీధిగుమ్మం దగ్గరవున్న ఆయనబోర్డు చూడ్డంచేత ఆ ప్లీడరుగారి పేరుకూడా చెప్పగలిగాడు. అంతచెప్పాక నమ్మకపోవడం ఎలాగ? ఆవిడ గోడగడియారం తీసియిచ్చింది. నాటికీ, నేటికీ వచ్చాడా?" అన్నాడు రాఘవరావు.

శ్రీదేవి తెల్లబోయింది. నిజమే! ఎవరో తెలియకుండా యివ్వడం తప్పే. కొంపదీసి పోడుగదా ఆ శివయ్య? పోనీ తన భర్త అయినా చూసివుంటే ఏ బజారులోనైనా కనబడితే గుర్తుపట్టి అడుగును. కాని ఆయన శివయ్యను చూడనేలేదే! అంతా తనే కుదిర్చిందాయె! నూటికో, కోటికో ఏ పేరంటానికైనా వెళ్ళవలసివస్తే కొంపలోంచి కదలడానికి బ్రహ్మప్రళయం అయేటప్పుడు తానైవూరంతా ఆగమ్మ కాకిలాగ తిరిగే శివయ్యను కనుక్కోగలదా? ఎప్పుడూ స్వతంత్రించి ఏ వ్యవహారంలోను జోక్యం కలుగజేసుకోని తను శివయ్యని కుదర్చడం విషయంలో యెందుకు కలుగచేసుకున్నట్టు?

తెల్లవారితే యిలాంటి రూపాయిలెన్నో ఖర్చు అవుతాయి. పోయినావున్నా అయిదుకాదు పదికాదు. ఒక్క రూపాయి. ఒక్కనాడు పిల్లలు కొనుక్కున్నంతలేదు. "భర్త తిట్టినందుకుకాదు. తోడికోడలు చెప్పినందుకన్నట్టు రూపాయిపోయిందని కాదు. "భలేబేరం" అని అంతా హేళన చేస్తారేమోననీ ఆవిడ బాధ. అభిమానస్తురాలైన శ్రీదేవికి చాలా బాధగా వుంది.

"పోనిస్తూ పోతే పోయింది. ఇంతకీ పోలేదు. వూరికే అనుకున్నాం అంతే. మంగళాంబగారు చెప్పకపోతే ఆయనకేం తెలుసు మనకి కావాలని? ఆయనే వస్తాడు? ఒకవేళ రాకపోతే పోయేది ఒక్క రూపాయి. అనవసరంగా బాధపడకు" అన్నాడు రాఘవరావు.

"అంత వూహయెందుకులెండి. ఇప్పుడే కనుక్కుంటాను" అంటూ నాలుగోకుర్రాడిని పంపి కనుక్కుంది. మంగళాంబగారు పంపిందట. శివయ్య పండుగలలో కావలిస్తే యెప్పుడైనా పిండివంట చేసిపెడుతూంటాడువిట వాళ్లింటికి వచ్చి. ఆయనరావడమే గాని యిలుమాత్రం ఆమెకు తెలియదట. కాని శివయ్య మంచి నమ్మకస్థుడని మంగళాంబగారు కబురుచేసింది.

"అమ్మయ్య" అనుకుంది శ్రీదేవి. శివయ్య మోసం చెయ్యడు. స్వతంత్రంగా వ్యవహరించినందుకు మోసపోలేదని ఆమె తృప్తి పడింది.

"ఎరగనివాడిని వంటకు రమ్మంటే వాడికి వచ్చునో రాదో వంట? పిండివంటలేకాని వంటచెయ్యలేడేమో కనుక్కున్నావా" అన్నాడు రాఘవరావు.

"ఇంకానయం రాకపోతే రాదని చెప్పడా? వస్తానని యెందుకు ఒప్పుకుంటాడు" అంది శ్రీదేవి.

"చేతకానివాళ్లైనా చేతకాదని చెబుతారా? ఏకాస్త పాగలో వండిపారేస్తే ఆరురూపాయలూ చేతులోపడతాయని ఆశచేత చేతకాకపోయినా వొప్పుకుంటారు" అన్నాడు రాఘవరావు.

"ఏదో పాపం బీదవాడు. అతనివాలకం, బట్టలూ చూస్తే నాగుండె తరుక్కుపోయింది అతనిబీదదశకి" అంది శ్రీదేవి.

"అయితే ఓ్ధం మంగలికాదుకదా కొంపముంచి?" అంటూ రాఘవరావు వీధిలోకి దక్కుబోయాడు.

శ్రీదేవికి ఇదొకసమస్య కొత్తది వుత్పన్నమైంది. ఓ్ధం మంగలిఅయితే మంగళాంబగారు పిండివంటలు ఎలా చేయిస్తోంది. భర్త మాటవరసకి అన్నమాటగాని నిజంగా కాదని ఆమెకు తెలుసు. కాని, శివయ్య వాలకంమాత్రం అలాగే వుంది. నీరుకాసులు పట్టేవాడిలాగ, శివవాహకుడిలాగ, నీళ్లబిందెలు మోసేవాడిలాగ వున్నాడు కాని, వంటచేసేవాళ్ల లక్షణాలు కన్నపొడుచుకున్నా కనపడలేదు. ముఖాన వర్చస్సులేదు. పోనీ వర్చస్సుతో పనేమిటి? వంటేనా చేతనైతేసరి. గొడ్డుతోళ్లవంటి బట్టలు అవ్వాళ కట్టుకున్నాడుగాని పనిలోకి వచ్చేటప్పుడు పరిశుభ్రమైనవి యెందుకు కట్టుకోడు? ఏదో ఆరెండుగోజులూ కష్టపడక్కర్లేదు అని సమాధానపరచుకుంది శ్రీదేవి.

* * *

"అమ్మా, రేపు యెన్నిగంటలకి రానండి? తెల్లవారుఝామున నాలుగుగంటలు కొట్టాక రావచ్చాండి?"

మొన్న వుదయంవచ్చిన శివయ్యగారే! అడగడానికి వచ్చాడు. మొన్నటికన్న మాసినబట్టలు, గడ్డము ముఖం కప్పేసింది. చూసింది శ్రీదేవి. అతన్ని చూసి తనపిల్లలు జడుసుకుంటారేమోననిపించిందామెకు.

"శివయ్యగారూ ఏమిటీవాలకం? ఆ గుడ్డలేమిటి? ఈ కుళ్లుగుడ్డలతో వండితే ఎవరైనా తినగలరా? రేపు యీ బట్టలతోనే వస్తారా? శుభ్రమైనవి కట్టుకుంటారా? ఇలాంటివి ఒకళ్లు చెప్పాలా? మీకు తెలియక్కర్లేదుటయ్యా?" అని అడిగింది.

"ఈ బట్టతో యెందుకు వస్తానమ్మా? ఈ కండువా ఉతికి ఆరవేసుకుని వస్తాను. నా ఫైనాన్షియల్ సర్కుమ్‌స్టెన్సెస్ (నా ఆర్థిక పరిస్థితులు) వల్ల యీ బట్టలుకట్టుకోవలసి వచ్చింది. ఎన్నిగంటలకు రమ్మన్నారో చెబితే సరిగ్గా ఆవేళకు వస్తాను" అన్నాడు.

"అవునుగాని అసలు మీకు వంట చేతనౌనో, లేదో అని సందేహంగా వుంది.

చర్మపుబాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి. ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"

తయారీదార్లు

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం. (గంజాం), బొంబాయి.



క్రిందపడి కాళ్లూ చేతులూ బెణికితే

అమ్మ అమృతాంజనం వాడింది

వెంటనే తగిపోయింది!

అమృతాంజనము

అన్ని నొప్పులు జలుబులు, దగ్గులు మొదలైన వాటికి కూడా అమృతాంజనమే వాడండి.

★ దెబ్బతిన్న అహం ★

వంట బాగా లేకపోతే మాత్రం మా చిన్న పిల్ల కూడా తినదు సుమండీ! ఏ పూట వంట బాగా లేకపోతే ఆ పూట మానిపించేస్తాను. రేపు ప్రొద్దున్న అయిదయ్యే సరికల్లా రావాలి. ఆరుగంటలకు కాఫీ, ఫలహారం, పదిగంటల కల్లా భోజనాలు అయిపోవాలి. ఏమాత్రం ఆలస్యం కాకూడదు. పిల్లలు వుండలేరు" అని చెప్పవలసినదంతా చెప్పేసింది.

"అలాగేనమ్మా" అంటూ సెలవు తీసుకున్నాడు శ్రీదేవి వద్ద శివయ్య.

శివయ్య వుతికి కట్టుకుని వస్తానన్న కంచువా పంచకన్న తోలులాగ వుంది. చాకలి వుతికినా తెలుపు రావడం కల్ల సరిగదా మురికైనా పోతుందా అని సందేహం. అలాంటప్పుడు అతనికి లొంగుతుందా? అదే తప్ప మరొకటి లేదన్న మాట! అదే శరణ్యం!

తను తప్ప ఎవరు వండినా సరిపడని తన భర్త తను పదే పదే "వండలేను" అని చెబుతుంటే "పోనీ వండించుకో" అన్నాడేగాని, శివయ్య వాలకం చూస్తే అతనింట్లో వుండగా మంచినీళ్లు కూడా త్రాగుతాడని ఆమెకు నమ్మకం కలగలేదు. పండుగ రోజులలో లంఖణ ప్రాయంగా తినడమా తన భర్త? అది పండుగ అనిపిస్తుందా? అంత వరకు యెందుకు? తనకే రోత! పిల్లలు ఆ చుట్టుపట్లకే రారు భయం చేత! "ఛీ! ఎరక్కపోయి చెప్పాను. రూపాయి పోతే పోయింది. బీదవాడు. కుటుంబీకుడు. తింటే తిన్నాడు. ఓపిక లేకపోతే ఒక్క వస్తువే చేస్తాను. కాని మురిక్కూమాలిన శివయ్యను మాత్రం వంటకు రానియ్యను" అని నిశ్చయించుకుంది శ్రీదేవి.......

"మాపిన్ని యీరాత్రికి వస్తానంది. ఇప్పుడే వుత్తరం వచ్చింది. శివయ్యగారికి కబురు చెయ్యండి "మీ నౌకరు చేత" అని కబురంపిద్దామనుకుంటోంది మంగళాంబ గారికి శ్రీదేవి.

* * *

"శివయ్యగారు ఊరికి వెడుతున్నారుటండి అర్జంటు పనిమీద. మీరిచ్చిన అడ్వాన్సు రూపాయి యిచ్చేశాడు. ఇదిగో రూపాయి" అంటూ మంగళాంబ గారి నౌకరు రూపాయి నోటు యిచ్చి వెళ్లాడు.

ఆ రూపాయి నోటు చూసి శ్రీదేవి నిర్విణ్ణురాలైంది. శివయ్య రూపాయి పంపకపోతే బాగావుండేది. రూపాయి పంపడం తన అహంభావానికి గొడ్డలిపెట్టు అనిపించింది. తనకు బుద్ధి వచ్చేటట్టు చేశాడు. ఎంత పని చేశాడు! పాపం తను అన్న మాటలకు ఎంత బాధపడ్డాడో! అవమానపడ్డాడో! బట్టలు మాసేయేం? శివయ్య మనస్సు నిర్మలమైంది. విలువగల వస్త్రాభిరణాలు కలిగి ఐశ్వర్యంతో వున్నా తన మనస్సు స్వార్థం, కుచ్ఛితం, పరనిందతో కూడివుంది. పేదవాడుకదా అని తూలనాడింది. కూటికి పేదఅయితే కులానికి పేదా? బీదవాడయినా సాటివాడు! తన తప్పిదాన్ని భగవంతుడు క్షమించడు. "పేదవాని కోపం పెదవికి చేటు" తను ఎంతో యీసడింపుగా అన్న మాటలన్నీ తలవంచుకుని విన్నాడు. అయితే మాత్రం ఏమి చెయ్యగలిగాడు? ఎగుడు సమాధానమైనా చెప్పలేదే? బాధ లేకనా! ఎంత బాగ కలగకపోతే ఆరు రూపాయల జీతం వదులుకుంటాడు!

శ్రీదేవికి శరీరమంతా తేళ్లూ, జెర్రులు పాకుతున్నట్టు అనిపించింది.

"శివయ్య ఉత్తముడు. అటువాని మనసు కష్టపెట్టాను. అతని మనస్సు నిష్కల్మషమైనది. నా మనస్సు మురికిది. బొగ్గులలోని మాణిక్యంలాంటివాడు మాసిన బట్టలలోని శివయ్య. ఎదుటివాళ్ళ మనస్సుకి నొప్పి కలిగించేటట్లు మాట్లాడే నాకు గట్టి గుణపాఠం నేర్పాడు శివయ్య. అభిమానస్తురాలిని నేనే అనుకునేదాన్ని. అభిమానమనేది ధనిక దరిద్ర భేదములు లేకుండా అందరికీ వుంటుందని యీనాడు గ్రహించగలిగాను."

పెద్ద నిట్టూర్పు విడిచింది శ్రీదేవి.

"ఫైనాన్షియల్ సర్కమ్‌స్టెన్సెస్ వల్ల యీ బట్టలు కట్టుకోవలసి వచ్చింది" అన్న శివయ్య మాటలు గింగురుమంటూ అదే పనిగా వినబడుతూ శ్రీదేవి మనస్సును మరింత ఆందోళనపరుస్తున్నాయి

"పాపం చదువుకున్నవాడల్లే వుంది. ఇంగ్లీషు మాట వుపయోగించాడు!! అన్నట్టు శివయ్య బోర్డుస్కూల్లో పని చేసేవాడనీ ఆ జీతం చాలక యీ వృత్తిలో దిగి వుద్యోగం వదులుకున్నాడని మంగళాంబగారు చెప్పారు! బంధువుల యిళ్ళల్లో గాని, ఏ పాటి పరిచయం వున్న వాళ్ళిళ్ళల్లోనైనా గాని పనికి వప్పుకోడని కూడా చెప్పిందావిడ! సాటివాడే కాక విద్యావంతుడు కూడాను! ఇది ఘోరాపరాధం! ఈ పాపానికి ప్రాయశ్చిత్తం లేదు!" శ్రీదేవి పడుతున్న బాధంతా చివరికి దుఃఖరూపం పొందింది. రూపాయి నోటు చేతిలోంచి జారి క్రిందపడిపోయింది. శ్రీదేవి పక్కనే వున్న పడక కుర్చీలో కూలబడింది. కళ్లవెంబడి నీళ్ళు చెంపలమీదికి ప్రవహిస్తున్నాయి. ★